# **Awareness Programme on 'Disha Act-19'**

## **2nd December, 2019**

In the backdrop of Disha's brutal rape and murder in Hyderabad, Andhra Pradesh government recently passed the Act to ensure speedy justice to women victims.

To create awareness on this Act Women's Studies Centre of KBN College conducted a survey to I B.SC girls students on act on 2nd December, 2019.

In this programme the students discussed about Highlights of the Disha Act

- Introducing women and children offenders registry
- Exclusive punishment of death penalty for rape crimes
- Reducing the judgment period to 21 days
- Stringent punishment for sexual offences against children
- Punishment for harassment of women through social media
- Establishment of exclusive special courts in every district of Andhra Pradesh
- Reducing appeal to 3 months for disposal of rape cases.


2019/12/2 16:32

# అందరూ.. అందిపుచ్చుకోవాలి..!

## విపత్కర సమయంలో పోలీసు టోల్‌ఫ్రీ నెంబర్లే ఆయుధాలు

### ప్రచారం కల్పించాలంటున్న విద్యార్థినులు, అధ్యాపకులు

చిట్టిగర్, న్యూస్‌టుడే

**హైదరాబాద్‌లో వైద్యురాలి హత్య, అత్యాచారం సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పార్లమెంటును సైతం కుదిపేసింది.**

**ఆ యువతి.. :** ఆ సమయంలో డయల్ 100కి ఫోన్ చేసి ఉంటే పరిస్థితి వేరే రకంగా ఉండేదని పోలీసులతోపాటు, పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆమె ఆ సమయంలో తన చెల్లితో మాట్లాడుతూ తనకు భయం వేస్తుందని చెప్పింది. వెంటనే ఒక ఫోన్ పోలీసు టోల్‌ఫ్రీ నెంబర్లకు చేసి ఉంటే ఇలా జరిగేది కాదు.

**కారణం ఇదే :** ఆ నెంబర్లపై అవగాహన లేకపోవడం..చేస్తే వారు ఎలా స్పందిస్తారనే ఆందోళనతో ఆమె ఆ దిశగా అడుగులు వేయలేదు. ఆమె ఒక్కటే కాదు ఎక్కువ మంది విద్యార్థినులు విద్యావంతులకు ఆ నెంబర్లపై అవగాహన లేదనే విషయం 'న్యూస్‌టుడే' సర్వేలో వెల్లడైంది.

సోమవారం కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో 100 విద్యార్థినులతో 'న్యూస్‌టుడే' మాట్లాడింది. ఆ విషయాలు వారు చెప్పకనే చెప్పారు.



### ఆ మూడు నంబర్లు అందరూ తెలుసుకోవాలి



పెరుగుతున్న సాంకేతికతను యువతులు అందిపుచ్చుకోవాలి. పోలీసు టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోన్ చేస్తే చెప్పాల్సిన విషయం చెప్పలేకపోయినా మనం చేసిన కాల్ ఆధారంగా వారు మన దగ్గరకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అందరూ తప్పక టోల్‌ఫ్రీ నంబర్లు సేవ్ చేసుకోవాలి.

**చారుహాసినీ, డిగ్రీ విద్యార్థిని**

### వాటికి ఎక్కువ ప్రచారం కల్పించాలి



ఆ నెంబర్లు అన్ని ముఖ్యకూడళ్లలో బోర్డులు ఏర్పాటు చేయించాలి. సినిమా థియేటర్లలో డిస్‌ప్లే చేయాలి. పాఠశాలలు కళాశాల వద్ద ప్రత్యేకంగా బోర్డులు అందరికి కనిపించేలా చేయాలి. పోలీసులు కళాశాలలకు వచ్చి వాటిని వివరించి విద్యార్థినుల్లో మేమున్నామనే ధైర్యాన్ని నింపాలి.

**ఎస్.జాహ్నవి, డిగ్రీ విద్యార్థిని**

### పాఠశాల స్థాయి నుంచే అవగాహన అవసరం



అమ్మాయిలకు పాఠశాల స్థాయి నుంచే ఆత్మరక్షణపై చైతన్యం తీసుకు రావాలి. మనకు అందుబాటులో ఉన్న వాటితోనే తెలివిగా వ్యవహరించి శత్రువు నుంచి తప్పించుకోవాలి. ఉదాహరణకు చున్నీతో అతని కాళ్లకు చుట్టుకు నేలా పడేసి అక్కడ నుంచి జారుకొని పోలీసు టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోన్ చేయడం, వాట్సాప్‌కు చిన్న పదంతో మెసేజ్ పెట్టడం చేయాలి. ఏ ఆపద వచ్చినా భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ఉంటే ఎంతటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోవచ్చు.

**కృష్ణవేణి, అధ్యాపకురాలు, కేబీఎన్ కళాశాల**

### సర్వే ఫలితాలు ఇలా ఉన్నాయి




### అండగా ఉంటాం: సుధాకర్ ఏసీపీ

అమ్మాయిలు 'ఫోర్త్‌లైన్' యాప్ డౌన్‌లోడు చేసుకుని దానిపై ఉన్న ఎస్ఓఎస్‌పై వేలు పెడితే లొకేషన్‌తో సహా అన్ని వివరాలు పోలీసులకు చేరిపోతాయి. 4 నిమిషాల్లో అక్కడ ఉంటారు. టోల్‌ఫ్రీ నెంబర్లపై ప్రచారం కల్పిస్తాం. ఎవరూ అధైర్యపడకుండా ఫోన్ చేయవచ్చు. అన్ని రకాల సాయం సేవలు అందిస్తాం. అందరికీ అండగా నిలుస్తాం.

Date : 03/12/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, VIJAYAWADA WEST ) PageNo : Page 01